TELANGANA RISING
CURE - PURE - RARE

www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:28 SUNDAY ,JUNE 7,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 28 ఆదివారం 7 జూన్ 2026 పేజీలు :8 వెల: 4/-

## నిరుద్యోగులకు శుభవార్త

# టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ ప్రకటన

**విద్యాశాఖలో డీవైఈవో, గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టుల భర్తీ**

**మొత్తం 24 ఉన్నత స్థాయి పోస్టులకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్**

**జూన్ 12 నుంచి జులై 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**

**పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియను వేగవంతం చేసిన కమిషన్**

హంస కలం వార్త , జూన్ 6: తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వరుసగా శుభవార్తలు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియలో స్పష్టమైన వేగం కనబరుస్తూ, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రెండో కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో పరిపాలన, పర్యవేక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీవైఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2లో

## ఫాంహౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా

# కొట్లాడేందుకు సిద్ధం

**-మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వం..**

**-ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. మా నినాదం..**



హంస కలం వార్త , జూన్ 6: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. శనివారం కోహెడలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఫ్రూట్ మార్కెట్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లకు శంకుస్థాపన చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కాళేశ్వరంలో చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరానికి రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. 2లో..

## కోటిచెరువు భూమిని

# వెంటనే వెనక్కివ్వు



## పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్

**-కోటి చెరువు శిఖం భూమిని పవన్ కబ్జా చేశారన్న కవిత**

**-తెలంగాణ ప్రభుత్వానికి భూమిని అప్పగించాలని డిమాండ్**

**-తెలంగాణ కచ్చితంగా తమ జాగీరేనని వ్యాఖ్య**

హంస కలం వార్త , జూన్ 6 తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా 2లో..




## ఆ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే

# చర్యలు తప్పవు..

హంస కలం వార్త , జూన్ 6: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్ అధికారులతో మంత్రి సీతక్క శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మహిళా భవనాల నిర్మాణ పురోగతిని రోజూ పరిశీలిస్తామని తెలిపారు. మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. 8 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు.ఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం 2లో..

## తెలంగాణలో ఐదు జిల్లాలకు

# భారీ వర్ష సూచన




**•రాష్ట్రంలోకి విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు**

**•అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు**

**•హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లుల అంచనా**

2

## ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి

# కుమ్మక్కయ్యారు



**సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే హక్కు రేవంత్ కు లేదన్న హరీశ్**

**కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదని వ్యాఖ్య**

**ఈ ఏడాది 75 శాతం కృష్ణా నీటిని ఏపీ వాడుకుందని ఆరోపణ**

హంస కలం వార్త , జూన్ 6: పాలమూరు ప్రాజెక్టు సందర్భనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. నేడు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన 2లో..

## ఫోన్ ట్యాపింగ్ నిందితులకు కచ్చితంగా

# శిక్ష పడుతుందని జోస్యం

**-సొంత పార్టీ మంత్రులను కూడా వదల్లేదు: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంపీ చామల సంచలన వ్యాఖ్యలు**

**-ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చిన చామల**

**-బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం**



హంస కలం వార్త , జూన్ 6: తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నేడు సిట్ ఎదుట హాజరయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీడియా కమిటీ చైర్మన్‌గా 2లో..

# ఆ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు..

8 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు.దఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఎంపీడీవోలు ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత, పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో లక్ష్యాల సాధించాలని అధికారులకు.. మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు

పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. నేడు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు...బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు. ఈ వైఫల్యానికి గానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని, రాబోయే రోజుల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని మళ్లీ ఓడించి, పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు కచ్చితంగా శిక్ష పడుతుందని జోస్యం

తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నేడు సిట్ ఎదుట హాజరయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీడియా కమిటీ చైర్మన్‌గా ఉన్న ఆయన ఫోన్... జులై 30 నుంచి ఎన్నికలు ముగిసే వరకు అక్రమంగా ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించి, బాధితుడిగా ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. విచారణ అనంతరం చామల మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల వ్యూహాలు పసిగట్టేందుకు, కాంగ్రెస్ ముఖ్య నేతల సంభాషణలు వినేందుకు ఈ ట్యాపింగ్ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. అంతేకాకుండా, కేసీఆర్ కేవలం ప్రతిపక్షాలనే కాక.. అధికారం కోసం సొంత పార్టీ మంత్రులు, నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేయించారని, అందులో మాజీ మంత్రి హరీశ్ రావు ఫోన్ కూడా ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నుంచి వేరే పార్టీకి వెళ్లేవారిని ముందుగానే గుర్తించి బెదిరించారని దుయ్యబట్టారు. ఈ అక్రమ ట్యాపింగ్ నిందితులకు కచ్చితంగా కఠిన శిక్ష పడుతుందని జోస్యం చెప్పారు.

# బొగ్గు కొరతపై క్లారిటీ ఇచ్చిన సింగరేణి..

హంస కలం వార్త , జూన్ 6 గత 10 సంవత్సరాల్లో ఇదే అత్యల్ప స్థాయి స్టాక్‌గా నమోదు అయినట్లు స్పష్టం చేసింది. 2014--2024 మధ్య సగటు బొగ్గు నిల్వలు సుమారు 50 లక్షల టన్నులుగా ఉన్నాయని, అయితే ప్రస్తుత తగ్గుదల అసాధారణం కాదని.. ఇది సాధారణ ఉత్పత్తి, రవాణా ప్రక్రియలో భాగమేనని సంస్థ తెలిపింది. వర్షాకాలంలో థర్మల్ విద్యుత్ అవసరాల కోసం కనీసం 30 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు అవసరమని కూడా వివరించింది. ఓవర్‌బర్డెన్ పనులపై కొత్త నిబంధనలు ఓవర్‌బర్డెన్ పనులకు టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేసినట్లు సింగరేణి స్పష్టం చేసింది. సైట్‌ను ప్రత్యక్షంగా పరిశీలించకుండా కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయడం, మధ్యలో నిలిపివేయడం వంటి సమస్యలు ఎదురవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. శ్రీరాంపూర్ రాజ-2 సహా కొన్ని ప్రాజెక్టుల్లో పనులు మధ్యలో ఆగిపోవడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లిందని వివరించింది. ఈ కారణంగా మే 2025 నుంచి సైట్ విజిట్ సర్టిఫికేట్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ఇదే విధానం ఇతర ప్రభుత్వ సంస్థలు అయిన NMDC, GMDC, GIPCLలో కూడా అమల్లో ఉందని ఉదాహరణగా పేర్కొంది. ఆరోపణలపై విచారణ మెడికల్ బోర్డు నియామకాల్లో అక్రమాల ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ACB) విచారణ కొనసాగుతోందని సంస్థ తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు అరెస్టులు జరిగినట్లు, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అలాగే విజిలెన్స్ విభాగం కూడా అంతర్గత విచారణను కొనసాగిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం పేర్కొంది. మొత్తం వ్యవహారంపై పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకుంటున్నామని సంస్థ స్పష్టం చేసింది.

# ఫాంహౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధం

రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కాళేశ్వరంలో చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరానికి రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు.

**మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వం..**

కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. తాము వికాసం వైపు నడిపిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కేవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు. ఈనెల 15వ తేదీ తర్వాత వడ్లు కొనకపోతే మోదీ సర్కార్ సంగతి చూస్తామని హెచ్చరించారు. తమకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు.

**వ్యవసాయం కుంటుపడింది..**

భూముల ధరలు బాగా పెరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ మార్కెట్ నిర్మిస్తామని తాము హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం తాము చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మాసిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు.

**ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. మా నినాదం..**

కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, === వద్దంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని బీఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని ఆగ్రహించారు. వరంగల్ ఎయిర్‌పోర్టు కావాలని గతంలో తాము పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారని.. ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహించారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. తమ నినాదమని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. ఎంతమంది అడ్డంపడినా అభివృద్ధి పనులు ఆగవని తేల్చిచెప్పారు. సదుపాయాలు ఉంటేనే అంతర్జాతీయ స్థాయి నగరం అవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# నిరుద్యోగులకు శుభవార్త.. టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ ప్రకటన

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వరుసగా శుభవార్తలు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియలో స్పష్టమైన వేగం కనబరుస్తూ, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రెండో కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో పరిపాలన, పర్యవేక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీవైఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 గెజిటెడ్ స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. చాలాకాలంగా ఖాళీగా ఉన్న ఈ ఉన్నత స్థాయి పోస్టులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థల పనితీరును మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నియామకాలు విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయి పర్యవేక్షణను పటిష్ఠం చేయడానికి దోహదపడతాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల అర్హతలకు సంబంధించి కమిషన్ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయస్సు తప్పనిసరిగా 18 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లుగా నిర్ణయించారు. అయితే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని కమిషన్ స్పష్టం చేసింది. ఈ సడలింపుల వల్ల సీనియర్ అభ్యర్థులకు సైతం దరఖాస్తు చేసుకునేందుకు మంచి అవకాశం లభించనుంది. అర్హులైన అభ్యర్థులు జూన్ 12వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా జులై 19ని నిర్ణయించారు. చివరి నిమిషంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అభ్యర్థులు గడువు తేదీలోగా ముందే దరఖాస్తు చేసుకోవడం మంచిదని కమిషన్ సూచించింది. ఈ పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు, విద్యా అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, జిల్లాల వారీగా ఖాళీల కేటాయింపు, దరఖాస్తు రుసుము వంటి సమగ్ర సమాచారం కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ స్త్రజూంఎ.స్త్రశీఙ.ఱఅ ను సంప్రదించాలని కమిషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి వెబ్‌సైట్‌లో పూర్తిస్థాయి నోటిఫికేషన్ పీడీఎఫ్‌ను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

# కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు

తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా చేశారంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. పవన్ గనుక ఆ భూమిని ఆక్రమించలేదని చెబితే, వెంటనే ఆ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించి, అక్కడి నిర్మాణాలను, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ రికార్డుల ప్రకారం ఆ 10 ఎకరాల భూమి పూర్తిగా 'శిఖం' (ప్రభుత్వ) భూమి అని కవిత స్పష్టం చేశారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం 3 ఎకరాలను మాత్రమే శిఖం భూమిగా చూపి, మిగిలిన 7 ఎకరాలను 'మాగాణి' (ప్రైవేట్) భూమిగా మార్చేశారని.. ఇది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనే అని ఆమె ఎండగట్టారు. ఇటీవల పవన్ చేసిన "తెలంగాణ మీ అబ్బ సొత్తా.. మీ జాగీరా?" అనే వ్యాఖ్యలపై కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. "అవును, ఇది కచ్చితంగా మా జాగీరే! 1,200 మంది అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ఇది. ఇది తెలంగాణ ప్రజల సొత్తు, ఎవరి ముత్తాతలదో కాదు" అని కవిత ప్రతిస్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధానిని కూడా నిర్మించలేకపోయిన పవన్.. ఇప్పుడు తెలంగాణలో కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీకి సరైన స్థానిక నాయకులు లేకపోవడం వల్లే పవన్‌ను వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజా గాయకుడు గద్దర్‌కు తాను కారు కొనిచ్చి సాయం చేశానన్న పవన్ వ్యాఖ్యలను కూడా కవిత తప్పుబట్టారు. నైజాం ఏరియా నుంచి తన సినిమాల ద్వారా కోట్లాది రూపాయల రెవెన్యూ సంపాదిస్తున్న పవన్.. ఇక్కడి జానపద కళాకారులను గానీ, చిన్న నిర్మాణాత్మక శక్తులను గానీ ఎప్పుడైనా ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. పైగా జానపద కళాకారుల ట్యూన్లను వాడుకుంటూ వారికి కనీస గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ఆసక్తికరమైన పోలికను తెరపైకి తెచ్చారు. "అప్పట్లో (కేసీఆర్, టి. హరీశ్ రావు, రామారావు (కల్వకుంట్ల తారకరామారావు) పాలన అనుకుంటే.. ఇప్పుడు కూడా నడుస్తోంది(కొండారెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి) పాలనే" అంటూ వ్యగ్యంగా కామెంట్ చేశారు. గతంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులే బార్లా తెరిచిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఇలాగే అమ్మేసుకుంటూ పోతే రాబోయే తరాలకు ఏమీ మిగలదని, ఈ ల్యాండ్ స్కామ్‌లన్నింటినీ తాము త్వరలోనే బయటపెడతామని కవిత హెచ్చరించారు.

# తెలంగాణలో ఐదు జిల్లాలకు భారీ వర్ష సూచన

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించేందుకు వాతావరణం అనుకూలిస్తోంది. ఈ క్రమంలో జూన్ 7 (ఆదివారం) నాడు రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిక జారీ చేసింది. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఐఎండీ వెల్లడించిన తాజా బులెటిన్ ప్రకారం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అలాగే, రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లోనూ పలుచోట్ల ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో రానున్న 24 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షపు జల్లులు పడే వీలుందని అంచనా వేశారు. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 38 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో రుతుపవనాలు రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నట్లు వాతావరణ కేంద్రం వివరించింది.



# సంపాదకీయం

## ‘విద్యా వారం’లో సాధించిందేమిటి?

రాష్ట్ర ప్రభుత్వం 2026 మార్చి ఆరు నుంచి జూన్ పన్నెండు వరకు ‘ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక’ అనే తొంభై తొమ్మిది రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టింది. రెండున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన సమీక్ష, భవిష్యత్‌లో చేపట్టవలసిన కార్యాచరణ ఈ ప్రణాళికలో భాగం. ఇందులో విద్యారంగానికి సంబంధించి అనేక విషయాలను ప్రస్తావించారు. బోధన రంగంలో రావలసిన మార్పులు, విద్యార్థుల్లో ప్రోది చేయవలసిన సృజనాత్మకత, ఉపాధి కల్పన, ఇంటర్ డిసిప్లినరీ అధ్యయనం, యూత్ పార్లమెంట్, మోడల్ అసెంబ్లీ నిర్వహణ, అకడమిక్ సమాచారాన్ని డిజిటలైజ్ చేయడం, పేరెంట్స్--టీచర్స్ మీటింగ్స్, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సంక్షేమం మొదలైన లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించింది. ఈ లక్ష్యాలను పరిపూర్తి చేయడానికి మే 11 నుంచి 17 వరకు ఎడ్యుకేషన్ వీక్‌ను నిర్వహించారు. అయితే మొక్కుబడిగా జరిగే అనేక సభల తీరుకు ఇదేమీ భిన్నంగా లేదు. తెలంగాణ సమాజం అక్షర జ్ఞానాన్ని ఒడిసిపట్టి ఎల్లెడలా విస్తరించాలని ఎంతగానో తపించింది. ఈ నేపథ్యంలో ఇతర సమాజాలకు ఉన్న అనుకూలతలు తెలంగాణ పొందలేకపోయింది. బ్రిటీషాంధ్రకు మద్రాస్ ప్రావిన్సు ఇచ్చిన అవకాశాల వల్ల ఆంగ్ల విద్య, పత్రికల నిర్వహణ, వ్యాపార మెళకువలు, పెట్టుబడిదారీ ఆర్థిక నమూనా, నీటి వనరు కింద రూపుదిద్దుకున్న స్థిరమైన వ్యవసాయం అనుకూలతలు అయ్యాయి. ఆర్థిక, రాజకీయ ముందుచూపు మాత్రమే కాకుండా సాంస్కృతిక వికాసం కూడా ఆంధ్ర ప్రజలలో జరిగింది. ఫలితంగా తెలంగాణ ప్రజలు ఉమ్మడి రాష్ట్రంలో విస్మరణకు గురయ్యారనే సత్యం ఆలస్యంగా బోధపడింది. కనుక అరవయ్యో దశకం చివర్లో ప్రత్యేక తెలంగాణ కావాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. తిరిగి తొంభయ్యో దశకం చివర్లో తెలంగాణ ఏర్పాటు లక్ష్యం ప్రజా ఉద్యమ రూపాన్ని తీసుకున్నది. వందేళ్ల నుంచి తెలంగాణ సమాజం నాణ్యమైన విద్య కోసం ఎదురుచూస్తున్నది. పాలకుల ప్రయోగాలకు కేంద్రంగా ఉండిన ఈ నేల పొందిన దాని కంటే కోల్పోయిందే ఎక్కువ. ప్రజల సామూహిక పోరాటం వల్ల ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సారవంతమైన విద్యను పొందగలమనే సాంత్వనను పాలకులు ఇవ్వలేకపోతున్నారు. ఏలికలు ఒకరి మీద మరొకరు నెపం మోపుకోవడం వల్ల సమాజానికి ఒరిగేది శూన్యం. వివిధ రంగాలలో నాణ్యమైన ఫలితాలు రావాలంటే నైపుణ్యమైన మానవ వనరు ఉండాలనే ఎరుక పాలకులకు ఉంటేనే సమాంతరంగా విద్యను విస్తరించే ఆలోచనలకు పునాది పడుతుంది. దశాబ్ద కాలంలో అనుకున్న ఆకాంక్షలు నెరవేరలేదని ప్రజలు పాలకులను మార్చారు. కనుక కొత్త పాలకులు కొత్త విధానాలపై దృష్టిని కేంద్రీకరించి పనిచేయాలి. తెలంగాణలో వర్తమాన పాలకులు నాణ్యమైన విద్య ద్వారా నైపుణ్యాలను ప్రోది చేయగలమనే అవగాహన ఉన్నట్లుగా కన్పించినా, ఆ లక్ష్యం దిశగా అడుగులు పడకపోతే ఫలితం శూన్యం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు, స్కిల్ యూనివర్సిటీ రూపొందించడం, ఓయూకు వెయ్యి కోట్లు, ఉమెన్స్ యూనివర్సిటీకి 500 కోట్లు, పాలమూరు యూనివర్సిటీ మౌలిక వసతుల కల్పన కోసం నిధుల కేటాయింపు ఈ రెండేళ్లలో జరిగింది. విద్యా రంగం గురించి క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి రావలసిన మార్పుల గురించి నివేదికను రూపొందించడానికి తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేశారు. వారు విస్తృతంగా పర్యటించి పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ఉన్న పరిస్థితుల గురించి క్షేత్ర స్థాయి సమాచారాన్ని సేకరించారు. దాని ఆధారంగా నివేదికను రూపొందించి ప్రభుత్వ పెద్దలకు అందించారు. చాలా మంది విద్యార్థులలో పఠన, లేఖన నైపుణ్యాల కొరతను కమిషన్ గుర్తించింది. నైపుణ్యాలు లేని డిగ్రీలను ఉత్పత్తి చేసే కేంద్రాలుగా విద్యా సంస్థలు ఉంటే సమాజానికి నష్టం. ఏకోపాధ్యాయ పాఠశాలతో విద్యలో అనుకున్న లక్ష్యాలను చేరుకోలేమని కమిషన్ అభిప్రాయపడింది. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాలలో బోధించే వాళ్లు లేనప్పుడు నాణ్యమైన విద్య ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నను కమిషన్ సమాజం ముందు ఉంచింది. ఎనభై శాతం ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులతో ఉన్నత విద్యలో ఏ లక్ష్యాలను చేరుకోగలం? అధ్యాపకుల నియామక ప్రక్రియ జ్ఞానం, నైపుణ్యం ఉన్న వారిని ఎంపిక చేసుకోవడానికి అనుకూలంగా లేనప్పుడు మనం పొందే ఫలితాలు కూడా నాసిరకంగానే ఉంటాయి. ఎంపికలో, పదోన్నతులు కల్పించడంలో శాస్త్రీయ, హేతుబద్ధ దృష్టి ఉండాలి. అప్పుడే అనుకున్న విద్యా లక్ష్యాలను చేరుకోగలం. ఇవన్నీ సమకూరాలంటే ప్రభుత్వానికి విద్యారంగం ప్రథమ ప్రాధాన్యంలో ఉండాలి. అలాగే బడ్జెట్ కేటాయింపుల్లో ఉదాసీన తత్వం ఉండకూడదు. గంభీర ప్రకటనలతో మార్పు రాదు, ఆచరణాత్మకతకు పూనుకోవాలి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు వేగంగా మౌలిక వసతుల కల్పన మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి. బోధనకు సరిపడే ఉపాధ్యాయులను, అధ్యాపకులను నియమించాలి. విద్యాలయాల నిర్వహణకు కావలసిన నిధులను కేటాయించాలి. వృత్తి నిబద్ధతలో తలెత్తుతున్న పరిమితులను అధిగమించాలంటే పటిష్ఠమైన, చిత్తశుద్ధి కలిగిన పర్యవేక్షణ యంత్రాంగాన్ని నియమించాలి. తెలంగాణకు ఓయూ కేంద్ర బిందువు. సరాసరి రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి ఒక విద్యార్థి ఇక్కడ చదువుతుంటారు. కనుక దీనికి కేటాయించే నిధులు తెలంగాణ అభివృద్ధిలో భాగమని పాలకులు భావించాలి. ఓయూ అభివృద్ధికి వెయ్యి కోట్లు కేటాయించి ఆరు నెలలు అవుతోంది. ఇప్పటివరకు ఆ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఇక్కడ ఖాళీగా ఉన్న వెయ్యి ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మీనమేషాలు లెక్కిస్తే నాణ్యమైన విద్య అందని ద్రాక్ష అవుతుంది. రెండేళ్ల నుంచి యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు నత్తనడకలో ఉంది. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రి కూడా కావడం వల్ల ఆయన చొరవ చూపాలి. లక్షలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన, అందిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విస్మరణకు గురైన వర్గాల పిల్లలు చదువుకునే సంస్థలు ప్రభుత్వ విస్మరణకు గురికాకూడదనే ఎరుక ఏలికకు ఉండాలి. ఎడ్యుకేషన్ వీక్ నిర్దేశించుకున్న లక్ష్యాలు సాకారం కావాలంటే సభల కంటే చిత్తశుద్ధితో కూడిన కార్యాచరణకు ప్రభుత్వం పూనుకోవడానికి తెలంగాణ పౌరసమాజం జోక్యం విధిగా ఉండాలి.

# ‘సర్’ న్యాయాన్యాయాలు నిగ్గుదేలేనా?

భారత సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా) రాజ్యాంగ న్యాయస్థానం. అదే తుది అప్పిలేట్ కోర్టు కూడా. కొన్ని వ్యవహారాలలో దానికి సంపూర్ణ విచారణాధికారాలు ఉన్నాయి. దేశంలోని అన్ని న్యాయస్థానాలపైన పర్యవేక్షణాధికారాలు ఉన్నాయి. స్వంత తీర్పులను సమీక్షించే, తోసిపుచ్చే అధి కారాలూ ఈ సర్వోన్నత న్యాయస్థానానికి ఉన్నవి. ప్రజలను కలవరపరుస్తున్న అంశాలలో దేనినైనా తనంతటతాను విచారణకు స్వీకరించే అధికారం దానికి ఉన్నది. ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని లేదా ఒక కమిషన్‌ను నియమించగలదు. ఏదైనా కేసు విచారణలో భాగంగా ఒక అంశంపై దర్యాప్తును పోలీస్ ఏజెన్సీకి అప్పగించవచ్చు. పౌర, వాణిజ్య వివాదాల పరిష్కార బాధ్యతను ఒక మధ్యవర్తికి నివేదించవచ్చు. ఒక కేసు విచారణను ఒక హైకోర్టు పరిధి నుంచి మరో హైకోర్టు పరిధిలోకి మార్చవచ్చు. కోర్టు ధిక్కారానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించే అధికారం దానికి ఉన్నది. భారత రాజ్యాంగంపై సుప్రీంకోర్టు అభిప్రాయమే తుదిమాట. ‘న్యాయాన్ని సంపూర్ణంగా చేసేందుకు’ ఎటువంటి ఆదేశాన్ని అయినా జారీ చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన న్యాయస్థానం భారతదేశ సుప్రీంకోర్టే అని ప్రతీతి. సుప్రీంకోర్టుకు ఉన్న విస్తృత అధికారాలలో ఒకదాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. రాజ్యాంగానికి సంరక్షకుడిగా ఉండడమే అది. స్టేట్ ఆఫ్ మద్రాస్ వర్సెస్ వీజీరో కేసులో రాజ్యాంగ సంరక్షణ తన విధ్యుక్త ధర్మమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలు జరగకుండా నిశితంగా గమనిస్తుంటానని దాని సారాంశం. ఇప్పుడు, ఎన్నికల గురించి రాజ్యాంగం ఏమి చెప్పిందో చూద్దాం. ఓటర్ జాబితాలను రూపొందించడం, సవరించడం, ఆ ప్రక్రియను పర్యవేక్షించడం, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు సవ్యంగా సక్రమంగా నిర్వహించడం మొదలైనవన్నీ ఎన్నికల సంఘం విధులు అని అధికరణ 324 పేర్కొంది. వయోజన ఓటుహక్కు ప్రాతిపదికన పార్లమెంటు దిగువసభ (లోక్‌సభ), రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు నిర్వహించాలని అధికరణ 326 ఎన్నికల సంఘాన్ని నిర్దేశించింది. ‘ప్రతి పౌరునికి ఓటు హక్కు ఒక రాజ్యాంగ హక్కు’ అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భారతదేశంలో 18 సంవత్సరాల వయసు వచ్చిన ప్రతి వయోజనుడిని ఓటరుగా నమోదు చేసే ఎన్నికల సంఘం ప్రక్రియ ఒక రాజ్యాంగ బాధ్యత. ప్రతి వయోజనుడి పేరు ఓటర్ జాబితాలో విధిగా ఉండాలి. ఒక వ్యక్తి ఓటర్ అయ్యేందుకు పౌరసత్వం, నివాసం మొదలైన అర్హతలను కూడా రాజ్యాంగం, పౌరసత్వ చట్టం--1955, ప్రజాప్రాతినిధ్య చట్టం--1950 నిర్దేశించాయి. చట్టం ప్రకారం అ అర్హతలు ఉన్న వయోజనుడే ఓటరుగా నమోదవుతాడు. సార్వత్రిక వయోజన ఓటుహక్కు మన ప్రజాస్వామ్యానికి మౌలిక ప్రాతిపదిక. ఇది, 18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసున్న ప్రతి అర్హత గల పౌరుడికి ఓటుహక్కు కల్పిస్తుంది. ప్రతి వయోజనుడిని ఓటరుగా నమోదు చేయడమే నియమం. ఓటర్ల జాబితా నుంచి ఏ ఒక్కరినైనా మినహాయించాలంటే



అందుకు కచ్చితంగా, రాజ్యాంగబద్ధమైన ప్రమాణాలను పాటించవలసి ఉంటుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే, ఈ మినహాయింపు ఒక అసాధారణ చర్య. ఈ మినహాయింపునకు చట్టం నిర్దేశించిన పద్ధతులను విధిగా పాటించాలి. ఎవరినైనా ఓటర్ జాబితా నుంచి తొలగించే నిర్ణయం తీసుకుంటే అందుకు కారణాలు ఏమిటో లిఖిత పూర్వకంగా స్పష్టం చేయాలి. ఆ నిర్ణయం న్యాయసమీక్షలో నెగ్గవలసి ఉంటుంది. అప్పుడు మాత్రమే ఆ మినహాయింపు న్యాయబద్ధమైనది అవుతుంది. బిహార్ ‘సర్’ కేసులో మే 27న వెలువరించిన తీర్పులో సుప్రీంకోర్టు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది: ఓటర్ జాబితాల సవరణకు 2003 నాటి జాబితాలను ఎన్నికల సంఘం ప్రాతిపదికగా తీసుకుంది. 2003 ఓటర్ జాబితాలలో లేని వారు ఓటరుగా తన అర్హతను నిరూపించుకునేందుకు ఈసీ నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలలో ఏదైనా ఒకటికానీ అంతకంటే ఎక్కువ గానీ సమర్పించవలసి ఉన్నది. ఓటర్ జాబితాలలో పేర్లు ఉన్న వ్యక్తులకు పౌరసత్వం ఉన్నట్టుగా భావించి తీరాలని ఇందర్‌జిత్ బారువా (1985), లాల్‌బాబు హుస్సేన్ (1995) కేసుల తీర్పుల్లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఓటరుగా నమోదుకు సమర్పించిన డాక్యుమెంట్లను పరిశీలించి ఏ వ్యక్తి అర్హత అయినా సందేహాస్పదంగా ఉన్నప్పుడు ప్రతిపాదిత ఓటర్ల జాబితా నుంచి అతడి పేరు తొలగింపునకు కారణాలను పేర్కొంటూ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లేదా అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఒక షోకాజ్ నోటీసు జారీ చేస్తాడు. ఆ నోటీసుకు సదరు వ్యక్తి ఇచ్చిన వివరణల ఆధారంగా ఈఆర్ఓ నిర్ణయం తీసుకుంటాడు. ఆ నిర్ణయం తనకు ప్రతికూలంగా ఉన్న పక్షంలో ప్రజాప్రాతినిధ్య చట్టం--1969 లోని సెక్షన్ 24 (ఎ) కింద జిల్లా మెజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. అదే చట్టంలోని సెక్షన్ 24 (బి) కింద రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారికి రెండో అప్పీల్ చేసుకోవచ్చు. ఓటర్ జాబితాలను రూపొందించడంలోను లేదా సవరించడంలోను అతడి పౌరసత్వాన్ని పరిమితస్థాయిలో పరీక్షించే అధికారం ఎన్నికల సంఘానికి ఉంది. అయితే ఈ మొత్తం ప్రక్రియ న్యాయసమీక్షకు అనుగుణంగా ఉండాలని









సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. బిహార్‌లో ఇటీవలి ‘సర్’ ప్రక్రియ ద్వారా 2003 నాటి ఓటర్ల జాబితా నుంచి 47 లక్షల పేర్లను తొలగించారని ఆ తీర్పు పేర్కొంది. అంటే, బిహార్‌లో ప్రతి 100మంది వయోజనులలో ఆరుగురు ఓటర్లు తుది జాబితాల నుంచి మినహాయించబడ్డారు. హార్ ‘సర్’ కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువడకముందే పశ్చిమ బెంగాల్‌లో ఈ సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తిచేశారు. లక్షలాది ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తీసివేశారు. గగ్గోలు పుట్టడంతో సంబంధిత ఫిర్యాదులపై న్యాయసమీక్ష నిర్వహించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. పశ్చిమ బెంగాల్ ‘సర్’ ప్రక్రియపై అధికారిక గణాంకాల ప్రకారం మొదటి దశ పోలింగ్‌కు సంబంధించిన ఓటర్ జాబితాల నుంచి మరణం, నకిలీ నమోదు, నివాస ప్రదేశాల మార్పు, తదితర కారణాలతో మినహాయింపబడిన మొత్తం ఓటర్ల సంఖ్య 63.66 లక్షలు. ‘తార్కిక వైరుద్ధ్యాలు’ ప్రాతిపదికన మరో 27.16 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. మొత్తం తొలగింపులు 90.83 లక్షలు. తమ పేర్ల తొలగింపుపై తాత్కాలిక న్యాయాధికారులకు దాదాపు 25 లక్షల మంది అప్పీల్ చేశారు. మే 14, 2026 వరకు విచారణ జరిపి పరిష్కరించిన అప్పీళ్ల సంఖ్య 6,581; అప్పీళ్లను అంగీకరించి ఓటర్ జాబితాలలో తిరిగి చేర్చబడిన వారి సంఖ్య 4,043. అంటే, అప్పీళ్ల సక్సెస్ రేటు 61.43 శాతం. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు పేర్ల తొలగింపుపై న్యాయసమీక్ష జరిగిన ఏకైక రాష్ట్రం పశ్చిమబెంగాల్. బిహార్‌లో న్యాయసమీక్ష జరగలేదు. ఒకసారి, పశ్చిమ బెంగాల్‌లో అప్పీల్ సక్సెస్ రేటు 61.43 శాతాన్ని బిహార్‌లో పేర్లు తొలగించినవారి సంఖ్య అయిన 47లక్షలకు వర్తింపజేయండి. ఆ 47 లక్షల మందిలో ఇంచుమించు 28,87,210 మంది ఓటుహక్కుకు అర్హులనే నిర్ణయానికి సహేతుకంగా రావచ్చు. ఓటర్ జాబితాలలో తమ పేర్ల పునః చేర్పునకు వారు పూర్తి అర్హులు. అది వారి హక్కు. కానీ జరిగిందేమిటి? పై వాస్తవాలను బట్టి సర్ ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని విశదమవుతుంది. విశ్వసనీయత పూర్తిగా కొరవడిన వ్యవహారమది. ఈ ప్రక్రియ అమలు అనంతరం ప్రజాస్వామ్యం మనుగడలో ఉంటుందా?

# నక్సల్ ముక్త్ భారత్‌కు కొత్త సవాళ్లు!

వామపక్ష తీవ్రవాదం నుంచి భారత్‌ను విముక్తం చేసే లక్ష్యాన్ని సాధించినట్టు ఈ ఏడాది మార్చి మాసాంతంలో భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ లక్ష్య పరిపూర్తి అంతర్గత భద్రతా రంగంలో ఒక కీలక విజయం. అయితే భౌతిక ఆవరణంలో నక్సలిజం బలహీనపడుతున్నప్పటికీ, దానికి మద్దతుగా పనిచేసే ఒక అంతర్జాతీయ భావజాల నెట్‌వర్క్ ఇంకా చురుకుగా కొనసాగుతూ, కొత్త కథనాల నిర్మాణంతో నక్సలైట్ ఉద్యమాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. దయూరప్, ఉత్తర అమెరికా, ఆసియాలోని కొన్ని దేశాలలో ఉన్న సంస్థలు, ప్రచురణలు, కార్యకర్తల సమూహాలు, సిద్ధాంత వేదికలు కలిసి ఒక సమన్వయ వ్యవస్థగా పనిచేస్తున్నాయి. ఇవి ఆదివాసీలు, కార్మికులు, అట్టడుగువర్గాలపై అణచివేతకు పాల్పడే రాజ్యంగా భారతదేశాన్ని చిత్రీకరించే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నాయి. ఆ సంస్థలు, వేదికలు సృష్టిస్తున్న, వెలువరిస్తున్న కథనాలు రాజ్య వ్యవస్థను దోపిడీ యంత్రాంగంగా చూపిస్తూ, సాయుధ పోరాటాన్ని సమర్థించే మావోయిస్టు సిద్ధాంతంతో ముడిపడి ఉన్నాయి. ఆస్ట్రేలియాలోని రెడ్--స్పార్క్, అమెరికాలోని బ్యాన్డ్ థాట్ వంటి కొన్ని అంతర్జాతీయ వేదికలు మావోయిస్టు భావజాలాన్ని బహిరంగంగా ప్రచారం చేస్తున్నాయి. సాయుధ పంథాను సమర్థించే సైద్ధాంతిక పత్రాలతో సహా సీపీఐ (మావోయిస్టు) భావజాలానికి అనుకూలంగా ఉన్న వ్యాసాలు, పుస్తకాలను పునః ప్రచురిస్తున్నాయి. అలాగే, సాయుధ పోరాటాన్ని సమర్థిస్తున్న ‘ఇంటర్నేషనల్ కమిటీ టు సపోర్ట్ ది పీపుల్స్ వార్ ఇన్ ఇండియా’ నెట్‌వర్క్‌లు అంతర్గత భద్రతకు భారత ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తీవ్రంగా విమర్శిస్తూ, సాయుధ ఉద్యమానికి నైతిక మద్దతు సమీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. తీవ్రవాద వ్యతిరేక చర్యలలో భాగంగా భారత ప్రభుత్వం సామూహిక హత్యాకాండకు పాల్పడుతున్నదని అవి ఆరోపిస్తున్నాయి. డిజిటల్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ ప్రచురణలు ఈ కథనాల వ్యాప్తికి సాధనాలు. భౌతికంగా బలహీనపడిన ఉద్యమాలను భావజాల స్థాయిలో నిలబెట్టేందుకు ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. జర్మనీకి చెందిన ణవఎంశీశ్రీనివణఊవఅవఅ, అమెరికా/ ఫ్రాన్స్‌కు చెందిన ఎష్టువ =వస ఎవత్థుశ్రీస వంటి భావజాల వేదికలు భారత ప్రభుత్వ అంతర్గత భద్రతా చర్యలను ఒక క్రమ పద్ధతిలో సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్కోణంతో పునర్వ్యాఖ్యానిస్తున్నాయి. రెండో స్థాయి కార్మిక, హక్కుల పరిరక్షణ వేదికల ద్వారా ఆ కథనాలకు విశేష ప్రచారం లభిస్తోంది. ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కన్ఫడరేషన్ (ఐటీయూసీ), వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యుఎఫ్‌టీయూ) వంటి అంతర్జాతీయ కార్మిక సంస్థలు భారత కార్మిక సమస్యలపై తరచూ స్పందిస్తుంటాయి. అయితే, భారతదేశంలో వ్యవస్థాగత దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతున్నదనే అభిప్రాయాన్ని అంతర్జాతీయ సమాజంలో కలిగించడమే ఈ నివేదికల లక్ష్యంగా ఉంటోంది. బెల్జియంకు చెందిన ఎఖు ఝఎజూవంఅఖు వంటి సంస్థలు కొన్నిసార్లు దేశీయ నిరసనలను విస్తృత ప్రభుత్వ వ్యతిరేక కథనాలతో అనుసంధానిస్తున్నాయి. నక్సల్స్ అనుకూల అంతర్జాతీయ కథనాల సృష్టిలో విద్యావేత్తల, మేధావి వర్గాల ప్రమేయం ప్రముఖంగా ఉంటోంది. బ్రిటన్‌కు చెందిన అల్పా షా, జర్మనీకి చెందిన కాళికా మెహతా తదితర వ్యాఖ్యాతలు భీమా కోరేగావ్ కేసుల



వ్యవహారాలను ప్రస్తావిస్తూ వ్యవస్థాగత అణచివేతపై పలు వాదనలను ముందుకు తెచ్చారు. అటువంటి ఘటనలను ఎంపిక చేసుకుని వాటిని ఒకే దృక్కోణంతో విశ్లేషించడం, వివరించడం మేధా నిష్పాక్షికతను తెలియజేస్తుందా? పైగా ఆ పాక్షిక విపులీకరణలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించడం ద్వారా తిరుగుబాటుదారుల లక్ష్యాలకు అనుగుణమైన చిత్రణకే దోహదం చేస్తోంది. మరీ ముఖ్యంగా, ‘ఆపరేషన్ కగార్’ పై వ్యతిరేకత ఈ వ్యవస్థలో తరచూ కనిపించే అంశం. బ్రిటన్‌లోని విద్యార్థి సంఘాల నుంచి ఫిలిప్పీన్స్, ఆస్ట్రియాలోని కార్యకర్తల బృందాల వరకు అనేక సంస్థలు ఈ కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాయి. ఇది అంతర్గత భద్రతపై భారత ప్రభుత్వ నిర్ణయాలను అంతర్జాతీయీకరించి రాజకీయ అంశంగా మార్చే ప్రయత్నాలను సూచిస్తుంది.

# మంచిర్యాల అభివృద్ధిపై రాజకీయ రగడ

-పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు?
బీజేపీకి వంశీకృష్ణ సవాల్..
-మంచిర్యాలకు ఒక్క పెద్ద ప్రాజెక్టు చూపించండి..
-అభివృద్ధి అడ్డుకుంటూ
విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం..
-ప్రజా సంక్షేమమే లక్ష్యం.. రాజకీయాలు కాదు..

హంస కలం వార్త , జూన్ 6 మంచిర్యాల జిల్లా ప్రతినిధి లింగంపల్లి మహేష్

మంచిర్యాల జిల్లా అభివృద్ధిపై రాజకీయ వాగ్వాదం వేడెక్కింది. మంచిర్యాల అభివృద్ధి అంశంపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ చేసిన వ్యాఖ్యలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా స్పందించారు. కేంద్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం, మంచిర్యాల జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతానికి ఒక్క ప్రధాన ప్రాజెక్టు అయినా తీసుకువచ్చారా అని ప్రశ్నించిన గడ్డం వంశీకృష్ణ, అభివృద్ధి గురించి మాట్లాడే ముందు బీజేపీ నాయకులు తమ పనితీరును ప్రజల ముందు ఉంచాలని సవాల్ విసిరారు. అభివృద్ధి చేయ లేకపోయినా, ఇతరులు చేపడుతున్న పనులను విమర్శించడం సరైన రాజకీయ విధానం కాదని మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నానని, దాని ఫలితంగానే ప్రాంతానికి నిధులు, పలు అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులను కలవకుండా విమర్శలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. తన తాత కాకా వెంకటస్వామి, తండ్రి వివేక్ వెంకటస్వామి చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తుంచుకున్నారని, అదే కొందరు బీజేపీ నాయకులకు అసహనంగా మారిందని



విమర్శించారు. ఎన్నికల్లో ప్రజల మద్దతు సాధించి, ప్రాంతానికి ఒక ప్రధాన ప్రాజెక్టు తీసుకొచ్చిన తర్వాతే విమర్శలు చేయాలని సవాల్ చేశారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, అభివృద్ధి విషయంలో అన్ని రాజకీయ పక్షాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని, విమర్శల కంటే అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# అక్రమ ఇసుక మాఫియాపై ప్రత్యేక నిఘా

-అక్రమ ఇసుకపై ప్రభుత్వం ఉక్కుపాదం..
-ఇసుక వ్యవస్థలో వంద
శాతం పారదర్శకత ఆదేశం..
-నిఘా వ్యవస్థ బలోపే
తానికి మంత్రి వివేక్ సూచన..
-ప్రజలకు సులభ ఇసుక లభ్యతే లక్ష్యం..

హంస కలం వార్త జూన్ 6 మంచిర్యాల జిల్లా ప్రతినిధి లింగంపల్లి మహేష్

తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణాపై ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇసుక నిర్వహణ వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా మార్చి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో కీలక చర్యలు ప్రారంభించనుంది. గనులు భూగర్భశాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ టీజీఎండీసీ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఇసుక లభ్యత, నిర్వహణ, రవాణా విధానాలపై సమగ్రంగా చర్చించారు. అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ఇసుక సరఫరా, రవాణా ప్రతి దశలోనూ వంద శాతం పారదర్శకత ఉండేలా వ్యవస్థను మరింత బలపరచాలని ఆదేశించారు. ప్రజలకు ఇసుక సులభంగా అందేలా



చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. అదే సమయంలో అక్రమాలకు తావు లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మొత్తం వ్యవస్థను మరింత సమర్ధవంతంగా మార్చుతూ, సవాళ్లను అధిగమించి ప్రజా ప్రయోజనాలే కేంద్రంగా పాలన కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు..

# బాలాజీ నగర్‌లో సమస్యల తుఫాన్

-బాలాజీ నగర్‌లో బండి రమేష్ పాదయాత్ర..
-డ్రైనేజీ, రోడ్లపై ప్రజల ఆవేదన..
-అపోలో రోడ్డు విస్తరణపై చర్చ..
-సమస్యల పరిష్కారానికి హామీ..

బాలాజీ నగర్, జూన్ 6 ( హంస కలంవార్త )

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ విస్తృత పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర ప్రారంభమైన వెంటనే స్థానిక కాలనీవాసులు బండి రమేష్‌కు ఘన స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ప్రతి గల్లీ, ప్రతి వీధిని సందర్శించిన సందర్భంగా పెద్దలు, మహిళలు, కాలనీ అసోసియేషన్ నాయకులు, స్థానిక ప్రజలు తమ తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వినతిపత్రాలు అందజేసి దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రహదారి విస్తరణ అంశంపై కూడా ప్రజల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ గత పదేళ్లలో అభివృద్ధి పేరుతో భారీగా ఖర్చు చేసినట్లు చెబుతున్నా కాలనీల్లో సమస్యలు ఇంకా



కొనసాగుతున్నాయని ప్రశ్నించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీ లిస్తామని, సంబంధిత అధికారులతో చర్చించి సమగ్ర పరిష్కారం తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ పునరు ద్ధరణకు తక్షణ చర్యలు తీసుకుంటామని, రోడ్ల అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించేలా కృషి చేస్తామని తెలిపారు. అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రహదారి ఇప్పటికే ప్రభుత్వం 40 అడుగుల రహదారిగా మంజూరు చేసిందని, దానికి సుమారు ఒక కోటి రూపాయల నిధులు కేటా యించినట్లు పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అందరికీ అనుకూలమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే తాను ఎదురైన ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తానని హామీ ఇచ్చారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే అధికారుల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. తాను మళ్లీ పాదయాత్రకు వచ్చే సమయానికి బాలాజీ నగర్‌లో ఒక్క సమస్య కూడా మిగలకూడదని అధికారులకు, ప్రజలకు సూచించారు. ఈ పాదయాత్రలో కాలనీవాసులు, పెద్దలు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ బండి రమేష్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు..

# మహిళల భద్రతకు డ్రైవింగ్ మిషన్

-హైదరాబాద్‌లో డీజీపీ సీవీ ఆనంద్ స్త్రీ రైడ్స్
ప్రారంభం..
-మహిళలకు బైక్, ఆటో డ్రైవింగ్ శిక్షణ..
-తొలి విడతలో 55 మంది మహిళలు..
-భద్రత, సాధికారతే లక్ష్యం..

హైదరాబాద్, జూన్ 6 ( హంస కలంవార్త )

మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ శనివారం హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ పోలీస్ లైన్స్‌లో స్త్రీ రైడ్స్ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా మహిళలకు ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు నడిపే డ్రైవింగ్ నైపుణ్యాల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. మొదటి విడతలో ఎంపిక చేసిన 55 మంది మహిళలకు ఉమెన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో



శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. రవాణా రంగంలో మహిళలపై జరుగుతున్న వేధింపులను తగ్గించడంతో పాటు, మహిళలను స్వయం సమృద్ధులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పోలీసులు పేర్కొన్నారు. శిక్షణ పొందిన మహిళలు భవిష్యత్తులో తోటి మహిళలకు సురక్షిత రవాణా సేవలు అందించనున్నారు.ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళ సాధికారతను బలోపేతం చేయడమే ఈ స్త్రీ రైడ్స్ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని తెలిపారు..

## మందమర్రిలో మంత్రి దంపతుల వేడుకలు



హంస కలం వార్త జూన్ 6 మంచిర్యాల జిల్లా ప్రతినిధి లింగంపల్లి మహేష్

తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, సరోజన దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంత్రి దంపతులు ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. మందమర్రి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, వివేక్ వెంకటస్వామి, సరోజన దంపతులు సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, కార్మిక సంక్షేమం, గనుల రంగ ప్రగతికి చేపడుతున్న కార్యక్రమాలను నాయకులు ప్రశంసించారు. వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, మైనారిటీ విభాగం ప్రతినిధులు, సేవాదళ్ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం సభకు మియాపూర్ రెడీ మోడ్



మియాపూర్, జూన్ 6:

సోమవారం మియాపూర్‌లో జరుగనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలు, అనంతరం నిర్వహించనున్న బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాజరుకానున్న నేపథ్యంలో ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అల్విన్ కాలనీ, శంషిగూడ డివిజన్ల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఐక్యంగా పాల్గొని, సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికేలా భారీ స్థాయిలో సమీకరించుకోవాలని, సభను విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పట్వారీ శశిధర్, గోపాల్, మారెళ్ళ శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, బోయ కిషన్, పాండు గౌడ్, జిల్లా గణేష్, కాశీనాథ్ యాదవ్, రాందాస్ గౌడ్, లింగం, సుధాకర్, సత్తయ్య, జగదీష్, వేలు, రామచందర్, యాదగిరి, సంగమేష్, గణేష్, రెహ్మాన్, మహేష్, రవీందర్, నగేష్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నరసింహులు, నాగరాజు, ఖలీమ్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## వర్షాకాలం ముందు మట్టి రోడ్లపై ఆందోళన

-వెంకట సాయి నగర్‌లో సీసీ రోడ్లపై వినతి..
-వర్షాల వల్ల రోడ్ల దుస్థితిపై ఆందోళన..
-తక్షణ మంజూరు కోరిన కాలనీ వాసులు..
-చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసా..

హైదరాబాద్, జూన్ 6:



వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రామంతపూర్ భాగ యత్ వెంకట సాయి నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల మంజూరు చేయాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సీసీ రోడ్లు లేకపోవడంతో రానున్న వర్షాకాలంలో మట్టి రోడ్లు పూర్తిగా బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని వారు వివరించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు నిత్యావసర పనుల కోసం రాకపోకలు సాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉండటంతో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పరిపాలనా అనుమతులు మంజూరు చేసి నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని వారు కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంకట సాయి నగర్ కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని మల్కాజ్ గిరి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సీసీ రోడ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి నిధులు మంజూరు చేయించేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, రవికుమార్, సంజీవ, ఐలేష్ యాదవ్, రమేష్ యాదవ్, శంకర్, రమేష్ శెట్టి, గోపాల్, సర్వ సత్తయ్య యాదవ్, ఆర్. గోవింద్, జి. అశోక్, సి హెచ్ శ్రీనివాస్ గౌడ్, కొల్ల నవీన్ కుమార్, భూపతి నరసింహ, విద్యాసాగర్, బి. చలపతి రావు, రామకృష్ణ, శివ, బాల కొమురయ్య, నరేష్, స్వామి, చంద్రం చారి, గణేష్, హుసేన్ తదితరులు పాల్గొన్నారు..

# బాలబాలికల సంరక్షణ మనందరి సమిష్టి బాధ్యత

-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

-మహిళల,బాలిక భద్రతే మా బాధ్యత సీపీ గౌష్ ఆలం,





జూన్ 6 ( హంస కలంవార్త )

బాలబాలికలబ సంరక్షణ మనందరి సమిష్టి బాధ్యత కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్ కన్వెన్షన్ లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బాల పంచాయతీపై నిర్వహించిన అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి భద్రత,సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పిల్లలపై జరుగుతున్న వివిధ రకాల దౌర్జన్యాలు, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, ఆన్లైన్ వేధింపులు వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల హక్కులపై అవగాహన పెంపొందించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత సురక్షితంగా తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో బాలల సమస్యలను గుర్తించి, వెంటనే పరిష్కరించే వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. బాలల అభిప్రాయాలకు విలువనిస్తూ, వారి ఆలోచనలకు వేదిక కల్పించేందుకు బాల పంచాయతీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. “బాలల హక్కుల పరిరక్షణకు, వారిలో నాయకత్వ వికాసానికి ‘ఇదొక అద్భుతమైన వేదిక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు తమ గ్రామం, పాఠశాల, కుటుంబం, సమాజ పరమైన సమస్యలను స్వయంగా గుర్తించడమే కాకుండా ఆయా సమస్యలపై చర్చించి పరిష్కారాలను వెతకడం అద్భుతమని ఆయన పేర్కొన్నారు. ఆలోచనా శక్తిని, దృక్పథాన్ని విస్తృత పర్చుకోవడం వారిలో ఆత్మవిశ్వాసం మెండుగా పెరుగుతుందన్నారు. ఆరోగ్యం, విద్య, బాలల రక్షణ వంటి కీలక అంశాలపై పిల్లలు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేస్తూ గ్రామాభివృద్ధిలో చురుకుగా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై కూడా పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడుపుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని, సాంకేతికత వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బాలల హక్కులు, రక్షణ అంశాలపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. “మహిళల,బాలిక భద్రతే మా బాధ్యత : సీపీ గౌష్ ఆలం” కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ మహిళలు, బాలల భద్రత కల్పించడమే తమ బాధ్యత అని, అందుకే జిల్లా పోలీసు శాఖ మహిళలు, బాలికల రక్షణ, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో బాలికలను రక్షించేందుకు వినూత్న కార్యక్రమాలు ఇప్పటికే చపట్టామని, అందులో భాగంగానే ‘స్నేహిత’ అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేకంగా ‘సీక్రెట్ బాక్స్’ లను ఏర్పాటు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదేశించామని సీపీ తెలిపారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా, వేధింపులనైనా ఈ సీక్రెట్ బాక్సుల ద్వారా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, ఈ బాక్సులకు తాళాలు వేసి ఉంచుతామని, వాటి తాళం చెవులు మహిళా కానిస్టేబుళ్ల ఆధీనంలోనే ఉంటాయని,ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులు ఎదురైనా అధైర్యపడకుండా తక్షణమే షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సీపీ సూచించారు. బాధితులు నేరుగా కాకుండా మొబైల్ నంబర్ 8712670759 ద్వారా వాట్సాప్ లేదా కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సత్వర చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అందు వల్ల నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని సీపీ పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్లు శ్రీలత, పుల్లయ్య, రమేష్‌లతో పాటు షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగానికి చెందిన సభ్యులు, మహిళలు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య జగ్గారెడ్డి..చిన్నారులకు సైకిల్ కానుక

-సంగారెడ్డిలో జగ్గారెడ్డి సైకిళ్ల పంపిణీ..

-4000210 చిన్నారులకు సైకిళ్లు అందజేత..

-పిల్లల్లో ఉత్సాహం, చదువుపై దృష్టి..

-అర్హులందరికీ సైకిళ్లు హామీ..

సంగారెడ్డి, జూన్ 6 ( హంస కలంవార్త )

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటివరకు 400 మంది చిన్నారులకు సైకిళ్లు అందజేసిన ఆయన, శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువుపట్ల ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్థానిక పిఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ప్రత్యేకంగా సైకిళ్లు పంపిణీ చేశారు. గత వారం



టోకెన్లు పొందిన వారికి ఈరోజు సైకిళ్లు అందజేయగా, టోకెన్ లేని చిన్నారుల వివరాలు కూడా నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆధార్ కార్డులు, తల్లిదండ్రుల ఫోన్ నంబర్లతో పూర్తి వివరాలు తీసుకుని, అర్హులందరికీ సైకిళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సైకిళ్లు రాని చిన్నారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సైకిళ్లు అందజేస్తామని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు..

# జేఎన్‌టీయూ క్యాంపస్‌లో కలకలం





Cases List - Javvaji Dileep

1) 302/2015 - CC-1126/2015
2) 698/2015 - CC-1038/2015
3) 741/2015 - Kukatpally PS
4) 559/2016 - KPHB PS
5) 757/2016 - KPHB PS
6) 29/2017 - KPHB PS
7) 352/2018 - Dundigal PS
8) 500/2022 - CC-6231/2022
9) 300/2023 - CC-1201/2023
10) 215/2024 - CC-2969/2024
11) 287/2024 - KPHB PS
12) 958/2024 - CC-2966/2024
13) 1237/2024 - CC-41/2025
14) 426/2025 - KPHB PS
15) 255/(Year NA) - Nallakunta PS
+ others



-ఎస్ పి ఎఫ్, జేపీఎఫ్ పేరుతో అక్రమ కార్యకలాపాల ఆరోపణలు..

-నకిలీ పత్రాలతో నమోదు జరిగిందని అనుమానం..

-విద్యార్థులపై బెదిరింపులు, ఒత్తిళ్ల ఆరోపణలు..

-హాస్టళ్లలో అక్రమ ప్రవేశాలు, దాడుల ఫిర్యాదు..

-సీసీటీవీ వ్యవస్థ నిలిపివేతపై తీవ్ర ఆందోళన..

-ఆర్థిక అక్రమాలు, వసూళ్ల ఆరోపణలు విచారణ డిమాండ్..

జేఎన్‌టీయూ, జూన్ 6 ( హంస కలంవార్త )

రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ క్యాంపస్‌లో విద్యార్థుల భద్రత, అకడమిక్ వాతావరణాన్ని దెబ్బతీసేలా స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం అలియాస్ జేఎన్‌టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ పేరుతో ఒక వ్యవస్థీకృత సమూహం అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారం క్యాంపస్‌లో పెద్ద కలకలం రేపింది. ఈ ఆరోపణలపై పీహెచ్‌డీ స్కాలర్లు, విద్యార్థులు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావుకు ఘాటు ఫిర్యాదు సమర్పించారు. ఈ వ్యవహారంపై తక్షణమే స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో రామకృష్ణ రెడ్డి చల్ల, పితాని సందీప్ గౌడ్ సహా పలువురు స్కాలర్లు ఉన్నారు. రిజిస్ట్రార్ ఈ అంశాన్ని అత్యంత తీవ్రంగా పరిగణలోకి తీసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి అవసరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసినట్లు సమాచారం. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, 2024 డిసెంబర్‌లో క్యాంపస్‌లో ప్రారంభమైన ఈ వ్యవస్థ, నకిలీ పత్రాలు, తప్పుడు చిరునామాలు, ఫోర్జరీ ఎన్ఓసి ఆధారాలతో నమోదు అయిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సంబంధిత ఆస్తి యజమాని కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో జవ్వాజీ దిలీప్, బి. రాహుల్ నాయక్, శివ కృష్ణ రెడ్డి, చందు, సాగర్ నాయక్, దుర్గాప్రసాద్ డ్రాకో శ్రీనివాస్ రావు తదితరుల పేర్లు ఫిర్యాదులో ప్రస్తావించబడ్డాయి. వీరిలో కొందరిపై ఇప్పటికే తీవ్రమైన కేసులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. క్యాంపస్‌లో పరిస్థితి అత్యంత ఆందోళ నకరంగా మారిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, పరీక్షల్లో ఫెయిల్ చేస్తామన్న హెచ్చరికలు, హాజరు తగ్గిస్తామనే ఒత్తిళ్లు, కార్యక్రమాలకు బలవంతంగా హాజరు కావాలని మానసిక ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, హాస్టళ్లలో మద్యం సేవించడం, విద్యార్థులపై దాడులు, పబ్లిక్ ప్రదేశాల్లో వేధింపులు, ఫిర్యాదు చేసిన వారిని భయపెట్టే ప్రయత్నాలు జరుగుతు న్నాయని తీవ్ర అభ్యంతరాలు వ్యక్త మయ్యాయి. కొన్ని ఘటనలకు సంబంధించి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు కూడా సమాచారం. మంజీర, కృష్ణ, గౌతమి హాస్టళ్లలో అనధికార వ్యక్తులు దీర్ఘకాలంగా నివసిస్తున్నారని, గెస్ట్ హౌస్ సదుపాయాలు అక్రమంగా వినియోగిం చబడుతున్నాయని ఆరోపణలు మరింత తీవ్రతను సంతరించుకున్నాయి. క్యాంపస్ భద్రతా వ్యవస్థపై కూడా అనుమానాలు వ్యక్తమయ్యాయి. సీసీటీవీ కెమెరాలను ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి, ఆ సమయంలో అనధికార ప్రవేశాలు, అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో స్పష్టం చేశారు. ఆర్థిక అక్రమాల ఆరోపణలు కూడా తీవ్ర చర్చనీయాం శంగా మారాయి. ప్రైవేట్ కాలేజీలపై అఫిలియేషన్, అప్రూవల్, అక్రిడిటేషన్ పేరుతో ఒత్తిడి తెచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారని, టెండర్లు, కాంట్రాక్టుల్లో జోక్యం చేసుకుని కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. కొంతమంది వ్యక్తులు 2013 నుంచి పునరావృత అడ్మిషన్లు తీసుకుంటూ విద్యార్థి హోదాను కొనసాగిస్తూ హాస్టల్, స్కాలర్‌షిప్ వంటి ప్రభుత్వ సదుపాయాలను దుర్వినియోగం చేస్తున్నారని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే, కొందరు సీనియర్ అధ్యాపకులు, డైరెక్టర్లపై తప్పుడు ఫిర్యాదులు చేసి ఒత్తిడి తీసుకురావడం, వారి ప్రతిష్టను దెబ్బతీయడానికి కుట్రలు జరుగుతున్నాయని తీవ్ర ఆరోపణలు వెలువడ్డాయి. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయి స్వతంత్ర విచారణ జరిపి, సంస్థ చట్టబద్ధత, నిధుల మూలాలు, భద్రతా లోపాలు, హాస్టల్ ఆక్రమణలు, బెదిరింపులు, అంతర్గత సహకారం వంటి అన్ని అంశాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. క్యాంపస్‌లో ఈ ఆరోపణలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తుండగా, యూనివర్సిటీ యాజమాన్యం తీసుకునే తదుపరి చర్యలపై ఉత్కంఠ నెలకొంది.

# రుతుపవనాల రాక నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు

జూన్ 6 ( హంస కలంవార్త )

మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి వరి కొనుగోలు ప్రక్రియ,ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని



తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులు, గోదాములకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఖాళీ అయ్యాయని, మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

-పారిశుధ్య వాహనాలకు అప్పగించాలి
-ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి
-జల వనరులు సంరక్షించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

జూన్ 6 ( హంస కలంవార్త )





ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని,పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ పిలుపు నిచ్చారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలోని ప్రగతి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి,వ్యవసాయ,బడి బాట,ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం,జల సంరక్షణ, మహిళల రక్షణ, షి టీమ్,భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బుట్టలు పంపిణీ చేయాలని,బట్ట సంచులు ఇవ్వాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, జగ్గులు ఇవ్వాలని ప్రతి వేడుకలకు ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ,ప్రభుత్వ పథకాలు,సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజ ల్లోకి తీసుకువెళ్లడం,సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు.డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు .ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని,చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి,పొడి,సానిటరీ,ప్రత్యేక చెత్త వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు.నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు.ఎల్ నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధి కారులను సంప్రదించి,ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు.ఆయిల్ పామ్,సన్న వడ్లు,కూరగాయలు,పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు.ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని,పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు.పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపా యాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జల వనరులు సంరక్షించాలని,ఇంకుడు గుంతలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని,చెరువులు,గ్రామంలోని ఇంకుడు గుంతలు,పామ్ పాండ్ లు సిద్ధంగా ఉంచాలని పిలుపు నిచ్చారు.దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు.ఈ నెల 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా 2720 ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేశామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్,జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం,ఉద్యానవన శాఖ అధికారి శరత్,డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ,సర్పంచ్ జ్యోతి,మిషన్ భగీరథ,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు

జూన్ 6 ( హంస కలంవార్త )





రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,సి.పి.లు,ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని,ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు.ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని,అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యాపరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందో బస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు.ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని,ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజే యవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళా కానిస్టేబుల్ అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... జిల్లాలో 1 వేయి 204 మంది అభ్యర్థులు నీట్-2026 పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 5 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి విజయ వంతంగా నిర్వహించేందుకు అధికారుల సమ న్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగు తుందని, వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రవాణా సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.రాములు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖాధికారి లలిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ

-రెవిన్యూ కాలనీల్లో
-భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్..

జూన్ 6 ( హంస కలంవార్త )



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరియైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 37 ద్విచక్ర వాహనాలను, 02 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి డిఎస్పి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, గంజాయి,మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించవలసిందిగా కోరారు.మహిళలు ఆ పిల్లల భద్రత గురించి పలు సూచనలు చేశారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులతో మాట్లాడి వారి పరిష్కారానికి కృషి చేస్తానని, విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డేల్ 100నకు ఫోన్ చేసి పోలీసువారి సేవలు పొందాలని సూచనలు చేశారు. సుమారు 90 మందికి పైగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



జూన్ 6 ( హంస కలంవార్త )

మన కాలనీ – మన భద్రత – మన – బాధ్యత అనే అంశం పై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అవగాహన కల్పించారు.సీసీ కెమెరాల ఏర్పాటు తో నేరాల నియంత్రణ కట్టడి చేయవచ్చన్నారు.సైబర్ నేరాల్లొ ఉచ్చులో పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండవలన్నారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆర్మూర్ లో శనివారం నాడు శ్రీ సాయి గార్డన్స్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయన్నారు. నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ , నేరాలు జరిగిన సందర్భాల్లో నిందితుల ఆచూకీ తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , సైబర్ నేరగాళ్ల నుండి ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వారికి సంబంధించిన సమాచారం ఇవ్వకుండా సంబంధిత విలేజ్ పోలీస్ ఆఫీసర్ సంబంధించిన అధికారికి సంప్రదించగలరన్నారు. మత్తు పదార్థాల , దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని , ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళల సమాయత్తంగా ఉంటుందని తెలిపారు.

# దేవుడు మొక్కులో విషాదం

-మంజీర లో మునిగి ముగ్గురి మృతి..మరొక్కరి పరిస్థితి విషమం

జూన్ 6 ( హంస కలంవార్త )



బాన్సువాడ మండలం మంజీర నదిలో నలుగురు గల్లంతు అయ్యారు గల్లంతు అయిన వారిలో అనిత (40),పావని (15), శివాని (13 )ముగ్గురు మృతి చెందగ భాను ప్రసాద్ (12) అనే బాలుడు పరిస్థితి విషమంగ ఉంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.మృతుల్లో అనిత శివాని తల్లి కూతుర్లు ఉన్నారు.పిట్లం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన పండరి తమ మొక్కును తీర్చుకునేందుకు బాన్సువాడ మంజీర నది ఎల్లమ్మ గుడి వద్ద చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి బంధువులు వచ్చారు.మృతులు స్నానకి వెళ్ళారు ఒకరు లోపల జారి పోవడంతో ఒకరినొకరు బతికించే క్రమంలో గల్లంతయ్యారు.మృతులు తల్లి అనిత కూతురు శివాని లింగంపేట్ మండలం పరిమల గ్రామం నుండి వచ్చారు.పిట్లం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన బాలిక పావని (15) వచ్చింది.పిట్లం మండలం గోద్మేగావ్ కు చెందిన భాను ప్రసాద్ (13) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.బాలుడు భాను ప్రసాద్ ను వారి కుటుంబీకులు స్థానిక సెవెన్ హిల్స్ దవాఖానకు తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటనతో మృతుల గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జూన్ 6 ( హంస కలంవార్త )



త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. దముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళి ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి మాట్లాడుతూ, ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్వర్, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపి, సిపిఐ(ఎం), ఐ.ఎన్.సి., తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు ఎస్. సుబ్బారావు, వి. రామయ్య, ఎల్.సతీష్ బాబు, వి.రాజేష్, ఎన్.వీర బాబు, ఏ.గోపాల్, పాలడుగు టి.ఆర్. కృష్ణ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# క్రీడలు

## ఆఫ్ఘనిస్థాన్‌తో వన్డే సిరీస్ -కోహ్లీ స్థానంలో జట్టులోకి యశస్వి జైస్వాల్



ఆఫ్ఘనిస్థాన్ తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కోసం భారత జట్టులోకి యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ ను సెలెక్టర్లు ఎంపిక చేశారు. గాయపడిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్థానంలో అతడిని జట్టులోకి తీసుకుంటున్నట్లు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రకటించారు. జైస్వాల్ తన చివరి వన్డేలో సౌతాఫ్రికాపై అజేయ సెంచరీ (116 పరుగులు, నాటౌట్) తో అదరగొట్టడం విశేషం. ఇదే సిరీస్‌లో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ , హార్దిక్ పాండ్యా ఆడటం వారి ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుందని సెలెక్టర్లు స్పష్టంచేశారు.ఆఫ్ఘనిస్థాన్ తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కోసం భారత జట్టులోకి యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ ను సెలెక్టర్లు ఎంపిక చేశారు. గాయపడిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్థానంలో అతడిని జట్టులోకి తీసుకుంటున్నట్లు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రకటించారు. వెన్నునొప్పితో బాధపడుతున్న ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పటికే బెంగళూరులోని బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లో రిహాబిలిటేషన్‌లో ఉండగా.. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న రోహిత్ కూడా త్వరలో అక్కడికి చేరుకుని ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నాడు. ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడుతున్నప్పుడు కోహ్లీకి తొడ కండరానికి గాయమైంది. ఆ మ్యాచ్‌లో 75 పరుగులతో జట్టును గెలిపించినప్పటికీ ఆ తర్వాత గాయం తీవ్రత ఎక్కువవడంతో అతడు ఈ సిరీస్‌కు దూరమవాల్సి వచ్చింది. జూలైలో జరిగే ఇంగ్లండ్ వన్డే సిరీస్ నాటికి కోలుకునే అవకాశం ఉందని అగార్కర్ చెప్పారు. భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య వన్డే పోరు జూన్ 13న ధర్మశాల వేదికగా ప్రారంభం కానుంది. ఆ తర్వాత మిగిలిన రెండు వన్డే మ్యాచ్‌లు జూన్ 17న లక్నోలో, జూన్ 20న చెన్నైలో నిర్వహించనున్నారు. ఈ సిరీస్ ముగిసిన తర్వాతే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే పూర్తిస్థాయి భారత వన్డే జట్టును సెలెక్టర్లు ప్రకటించనున్నారు. రోహిత్, హార్దిక్‌లు ఫిట్‌నెస్ సాధిస్తేనే ఈ సిరీస్‌లో ఆడతారని, లేదంటే జట్టులో మరికొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

## అండర్18 హాకీ -భారత మహిళల జట్టుకు కాంస్య పతకం



జపాన్‌లో జరుగుతున్న మహిళల అండర్ 18 ఆసియాకప్ హాకీలో భారత జట్టుకు కాంస్య పతకం దక్కింది. మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో భారత్ 3-0 గోల్స్ తేడాతో కొరియాపై విజయాన్ని నమోదు చేసింది. సందీప్ కుమారి, స్వీటీ కుజుర్, నౌషీన్ నాజ్‌లు భారత్ తరపున గోల్స్ చేశారు. సెమీఫైనల్స్ మ్యాచ్‌లో చైనా చేతిలో షూటౌట్ ఓడిన భారత జట్టు బ్రాంజ్ మెడల్ ఫైట్‌లో గట్టిగా పోరాడింది. ఆరంభంలోనే డ్రీమ్ స్టార్ట్ అందింది. తొలి రెండు నిమిషాల్లోనే సందీప్ కుమారి గోల్స్ చేసింది. మహిళల అండర్ 18 ఆసియాకప్ హాకీలో భారత జట్టుకు కాంస్య పతకం దక్కింది. మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో భారత్ 3-0 గోల్స్ తేడాతో కొరియాపై విజయాన్ని నమోదు చేసింది. సందీప్ కుమారి, స్వీటీ కుజుర్, నౌషీన్ నాజ్‌లు భారత్ తరపున గోల్స్ చేశారు. దీంతో ఇండియా ఈ మ్యాచ్‌లో దూకుడు ప్రదర్శించింది. మ్యాచ్ మొత్తం ఇండియా జట్టు అటాక్ చేసింది. ఇక ఆట 16వ నిమిషంలో స్వీటీ కుజుర్ ఫీల్డ్ గోల్‌తో ఆధిక్యాన్ని పెంచింది. రెండు గోల్స్‌తో భారత మహిళల జట్టు మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఆ తర్వాత మళ్లీ 33వ నిమిషంలో భారత్‌కు మరో గోల్ దక్కింది. నౌషీన్ ఆ గోల్ స్కోరు చేసింది. ఈ టోర్నీలో నౌషీన్ తన ఖాతాలో మొత్తం 12 గోల్స్ వేసుకున్నది. సందీప్ కుమారి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్నది.

## ముగిసిన మొదటి రోజు ఆట -ఇండియా భారీ స్కోర్



అఫ్గానిస్థాన్‌తో జరుగుతోన్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో టీమ్ ఇండియా మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ ఆటలో భారత్ బ్యాటర్లు అద్భుత ప్రదర్శన చేశారు. తొలి రోజు ఆట ముగిసేసరికి.. మూడు వికెట్ల నష్టానికి 368 పరుగులు చేసింది. ఆరంభంలో ఓపెనర్లు కేఎల్ రాహుల్ (100: 165 బంతుల్లో 11 ఫోర్లు), యశస్వి జైస్వాల్ (24) పరుగులు రాబట్టారు. తర్వాత వన్‌డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్ (81)తో కలిసి కేఎల్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు 139 పరుగులు జోడించారు. క్రీజ్‌లో శుభ్‌మన్ గిల్ (103బి), రిషభ్ పంత్ (50బి) ఉన్నారు. వీరిద్దరూ ఇప్పటికే నాలుగో వికెట్‌కు 121 పరుగులు జోడించారు. అఫ్గాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 2, రహ్మాన్ షరిఫి ఒక వికెట్ పడగొట్టారు. సెంచరీకి కాస్త దూరంలో సాయి.. శతకం చేసిన వెంటనే కేఎల్ ఔటయ్యారు. అయితే, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుతమైన స్ట్రోక్ ప్లేతో ఆకట్టుకున్నాడు. మరో ఎండ్‌లో రిషభ్ పంత్ అప్పుడప్పుడు హిట్టింగ్ చేయడంతో పరుగుల వరద పారింది. ఈ క్రమంలో గిల్ తన కెరీర్‌లో 11వ శతకం పూర్తి చేసుకోగా.. రిషభ్ పంత్ 19వ అర్ధశతకం ఖాతాలో వేసుకున్నాడు. దీంతో భారత్ స్కోర్ 368/3 తో ముగిసింది.

# బిజినెస్

## దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పేగల్ఫ్



యుద్ధంతో భారత జీడీపీ పడిపోవచ్చు. ఈ ఆర్థిక సంవత్సరం 6.6 శాతానికే పరిమితం కావొచ్చు. ద్రవ్య సమీక్షలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అంచనాలు. ఇప్పటికైతే కీలక వడ్డీరేట్లు యథాతథం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను దేశ జీడీపీ వృద్ధిని 6.6 శాతంగానే అంచనా వేసింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ). 3 రోజుల ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష శుక్రవారం ముగిసిన అనంతరం తీసుకున్న నిర్ణయాలు, వేసిన అంచనాలను గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ సమీక్షలో దేశ ఆర్థిక వృద్ధికి సంబంధించి చేసిన 6.9 శాతం లెక్కను సవరించింది. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్ని ఎగదోస్తున్న విషయం తెలిసిందే. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్న నేపథ్యంలో భారత్‌కు ఆ సెగ గట్టిగానే తగులుతున్నది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను దేశ జీడీపీ వృద్ధిని 6.6 శాతంగానే అంచనా వేసింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ). 3 రోజుల ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష శుక్రవారం ముగిసిన అనంతరం తీసుకున్న నిర్ణయాలు, వేసిన అంచనాలను గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రవాణా ఖర్చుల భారంతో అన్ని వస్తూత్పత్తుల రేట్లూ ఎగిసిపడుతున్నాయి. ఈ క్రమంలోనే వీటి ప్రభావం దేశ ఆర్థిక వృద్ధిపై పడుతుందని ఆర్బీఐ అంటున్నది. అందుకే ఈసారి జీడీపీ అంచనాలకు కోత పెట్టింది. మొత్తంగా మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు పెరుగుతున్నకొద్దీ.. భారతీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావమూ ఎక్కువవుతుందని హెచ్చరించింది. దీనికితోడు అంతర్జాతీయ మార్కెట్లలో ఒడిదుడుకులు, వర్షాభావ పరిస్థితులతో ఈ ఆర్థిక సంవత్సరం.. ఆర్థిక ప్రగతికి అవకాశాలు అంతంతమాత్రంగానే ఉండొచ్చన్న ఆందోళనల్ని కనబర్చింది. రెపోరేటు 5.25 శాతంగానే.. ద్రవ్య సమీక్ష సందర్భంగా రెపోరేటును 5.25 శాతం వద్దే యథాతథంగా ఉంచాలని ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ)లోని సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. దీంతో ఇప్పటికైతే గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీరేట్లు ఎక్కడివక్కడే ఉండనున్నాయి. దాంతో రుణగ్రహీతలకు ఊరట దక్కింది. లేనిపక్షంలో ఈఎంఐలు భారంగా మారేవి. నిజానికి ఊహించినట్టుగానే ఆర్బీఐ ఈసారి వడ్డీరేట్ల జోలికి వెళ్లలేదు. ద్రవ్యోల్బణం ముప్పు పొంచి ఉన్నప్పటికీ.. ఆర్థిక వృద్ధికే సెంట్రల్ బ్యాంక్ అధిక ప్రాధాన్యతనిచ్చింది. ద్రవ్యోల్బణం విజృంభణే.. గల్ఫ్ యుద్ధం.. దేశ జీడీపీ అంచనాల్ని తగ్గిస్తే, ద్రవ్యోల్బణం అంచనాల్ని పెంచింది. ఈ ఏడాది ఏప్రిల్‌తో మొదలైన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.1 శాతంగా నమోదు కావచ్చని ఆర్బీఐ పేర్కొన్నది. ఇంతకుముందు 4.6 శాతంగానే ఉండొచ్చన్న అంచనాలున్నాయి. అయితే పెరుగుతున్న పెట్రో ధరలు, ఆ ప్రభావంతో కూరగాయలు, కిరాణా సరుకులు, ఇతరత్రా అన్ని వస్తూత్పత్తులకు పెరిగే రేట్ల దృష్ట్యా ద్రవ్యోల్బణం అంచనా మరో అర శాతం పెంచక తప్పలేదు ఆర్బీఐకి. మే 15 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు రూ.8 పెరిగిన సంగతి విదితమే. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో ఈసారి వర్షాలు తక్కువేనన్న వాతావరణ శాఖ అంచనాలూ గుబులు పుట్టిస్తున్నాయి. దేశీయ వ్యవసాయం ఎక్కువగా వర్షాధారమైనదే కావడంతో పంట దిగుబడులు తగ్గితే ఆహార ద్రవ్యోల్బణం పరుగులు పెట్టడం ఖాయమే. ఇప్పటికే రిటైల్, హోల్‌సేల్ ద్రవ్యోల్బణాల్లో పెరుగుదల మొదలైంది చూస్తూనే ఉన్నాం. ఇదిలావుంటే రిటైల్ ద్రవ్యోల్బణం కట్టడి లక్ష్యం 4 శాతంగానే ఉందని ఆర్బీఐ స్పష్టం చేసింది. తాజా ద్రవ్య సమీక్షలో ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నప్పటికీ.. వృద్ధికి ఊతమిచ్చేలా కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచడంతో వచ్చిన అనుమానాలపై గవర్నర్ మల్హోత్రా స్పష్టతనిచ్చారు. రాబోయే ద్రవ్య సమీక్షల్లో వడ్డీరేట్లు.. ధరల స్థిరీకరణే ధ్యేయంగా ఉంటాయంటూ పరోక్షంగా వడ్డింపులకు సంకేతాలిచ్చారు. ఇక ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 4.2 శాతంగా, జూలై-సెప్టెంబర్‌లో 5.1 శాతంగా, అక్టోబర్-డిసెంబర్‌లో 5.9 శాతంగా, జనవరి-మార్చిలో 5.4 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. చలామణిలోకి ప్లాస్టిక్ నోట్లు? త్వరలో చలామణిలోకి ప్లాస్టిక్ నోట్లు రాబోతున్నాయి. ఈ మేరకున్న ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని ఆర్బీఐ తెలిపింది. అయితే దీనిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని ద్రవ్య సమీక్ష అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గవర్నర్ మల్హోత్రా స్పష్టం చేశారు. పాలీమర్ కరెన్సీతో ఉన్న లాభాలు, నష్టాలను బేరీజు వేస్తున్నామని చెప్పారు. వాటిని చలామణిలోకి తెస్తే ఎటువంటి పరిస్థితుల్ని చూడాల్సి వస్తుందన్నదాన్నీ పరిశీలిస్తున్నామన్నారు. నిజానికి 2014 ఫిబ్రవరిలోనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో వంద కోట్ల రూపాయల విలువైన రూ.10 ప్లాస్టిక్ నోట్లను కొచ్చి, మైసూర్, జైపూర్, సిమ్లా, భువనేశ్వర్‌లలో చలామణిలోకి తేవాలనుకుంటున్నట్టు ప్రకటించింది. ప్రస్తుత కాగితపు నోట్లతో పోల్చితే పాలీమర్ కరెన్సీ త్వరగా పాడైపోకుండా, చిరిగిపోకుండా ఎక్కువకాలం మన్నికగా ఉంటుందని వివరించింది. అయితే వివిధ కారణాలతో ఆ పైలట్ ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు.

## మార్కెట్లకు రుచించని ఆర్బీఐ నిర్ణయం



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు మందగించనున్నదని, అలాగే ధరల సూచీ పుంజుకునే అవకాశం ఉన్నదని రిజర్వు బ్యాంక్ అంచనా మదుపరులను అమ్మకాల వైపు నడిపించాయి. వీటికి తోడు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, విదేశీ మదుపరులు భారీగా పెట్టుబడులను తరలించుకుపోవడం కూడా సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. ఫలితంగా వెయ్యి పాయింట్ల శ్రేణిలో కదలాడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 116.67 పాయింట్లు నష్టపోయి 74,243.34 పాయింట్ల వద్ద ముగిసింది. సూచీల్లో 2 వేల షేర్లు నష్టపోగా, 2 వేల షేర్లు లాభాల్లో ముగియడం విశేషం. దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు మందగించనున్నదని, అలాగే ధరల సూచీ పుంజుకునే అవకాశం ఉన్నదని రిజర్వు బ్యాంక్ అంచనా మదుపరులను అమ్మకాల వైపు నడిపించాయి. మరోవైపు, 50 షేర్ల ఇండెక్స్ సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 49.85 పాయింట్లు కోల్పోయి 23,366.70 వద్ద స్థిరపడింది. సూచీల్లో 2 వేల షేర్లు నష్టపోగా, 2 వేల షేర్లు లాభాల్లో ముగియడం విశేషం. దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు మందగించనున్నదని, అలాగే ధరల మొత్తంమీద ఈ వారంలో సెన్సెక్స్ 532.40 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 181 పాయింట్లు పతనం చెందింది. సూచీల్లో ట్రెంట్ షేరు 2.21 శాతం తగ్గి టాప్‌లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు టీసీఎస్, టాటాస్టీల్, ఎన్‌టీపీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ బ్యాంక్, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండిగో, బీఈఎల్, బజాజ్‌ఫైనాన్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, ఎస్బీఐ, మారుతి షేర్లు నష్టపోయాయి. కానీ, హెచ్‌యూఎల్, అదానీ పోర్ట్స్, బజాజ్‌ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, ఎల్‌అండ్‌టీ, పవర్‌గ్రిడ్, సన్‌ఫార్మా, ఐటీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి.

# హీరోగా ప్రేమ కథా చిత్రమ్ యాక్టర్

**-హైప్ పెంచుతున్న 'మొహబ్బత్' ఫస్ట్ లుక్**



మారుతి డైరెక్షన్‌లో వచ్చిన ప్రేమ కథా చిత్రమ్‌తోపాటు చిక్కిలిగింత, కాయ్ రాజా కాయ్ సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మెరిశాడు సంతోష్ కల్వచర్ల. ఈ యంగ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'మొహబ్బత్'. సంతోష్ కల్వచర్ల, శ్రేయాసి సేన్ కాంబోలో యూత్‌ఫుల్ లవ్‌స్టోరీగా వస్తోన్న ఈ చిత్రాన్ని మ్యాక్ డైరెక్ట్ చేస్తున్నాడు. సంతోష్ కల్వచర్ల, శ్రేయాసి సేన్ కాంబోలో యూత్‌ఫుల్ లవ్‌స్టోరీగా వస్తోన్న 'మొహబ్బత్' చిత్రాన్ని మ్యాక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచైన విషయం తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ యూత్‌లో హైప్ క్రియేట్ చేస్తుంది. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు ప్రాధాన్యత లేకుండా పోవడానికి నటీమణులను నిందించడం ముమ్మాటికీ తప్పని, దీని వెనుక సినిమా ఇండస్ట్రీ నడిచే ఒక పెద్ద వ్యాపార వ్యవస్థ ఉందని ఆషికా పేర్కొన్నారు. చాలా మంది హీరోయిన్లకు ఇలాంటి భారీ పాన్-ఇండియా సినిమాల్లో నటించడం అనేది కేవలం నటనకు సంబంధించిన ఎంపిక మాత్రమే కాదని, తమ కెరీర్‌ను మార్కెట్‌లో నిలబెట్టుకోవడానికి చేసే ఒక వ్యూహాత్మక నిర్ణయమని స్పష్టం చేశారు. బైక్‌పై వెళ్తున్న హీరోహీరోయిన్లు సూపర్ రొమాంటిక్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఈ మూవీలో అజయ్ ఘోష్, సాత్విక్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏబీఎస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అప్రోజ్ షేక్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ యూత్‌లో హైప్ క్రియేట్ చేస్తుంది. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు ప్రాధాన్యత లేకుండా పోవడానికి నటీమణులను నిందించడం ముమ్మాటికీ తప్పని, దీని వెనుక సినిమా ఇండస్ట్రీ నడిచే ఒక పెద్ద వ్యాపార వ్యవస్థ ఉందని నిర్మాత అఫ్రోజ్ తొలి సినిమానే అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా 'మొహబ్బత్' పాన్ ఇండియాగా స్థాయిలో రిలీజ్ చేసేలా సినిమాను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి. అన్ని రకాల ఎలిమెంట్స్‌తో సాగే ఎమోషనల్ యూత్ ఫుల్ జెన్ జీ చిత్రంగా ఉండబోతుందని మేకర్స్ చెబుతున్నారు.

# టాలీవుడ్ హీరోయిన్ల పాత్రలపై విమర్శలు

**- గట్టి కౌంటర్ ఇచ్చిన నటి ఆషికా రంగనాథ్!**



సౌత్ ఇండియన్ కమర్షియల్ సినిమాలలో, ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ హీరోల చిత్రాలలో హీరోయిన్ల పాత్రల నిడివి, వారి ఎంపికలపై వచ్చే విమర్శలకు ప్రముఖ నటి ఆషికా రంగనాథ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి టాప్ స్టార్స్ సరసన కేవలం భారీ రెమ్యునరేషన్, క్రేజ్ కోసమే హీరోయిన్లు నటిస్తున్నారని, నటనకు స్కోప్ లేని పాత్రలను గుడ్డిగా ఒప్పుకుంటున్నారని విమర్శకులు చేసే ఆరోపణలను ఆమె తీవ్రంగా తిప్పికొట్టారు. సౌత్ ఇండియన్ కమర్షియల్ సినిమాలలో, ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ హీరోల చిత్రాలలో హీరోయిన్ల పాత్రల నిడివి, వారి ఎంపికలపై వచ్చే విమర్శలకు ప్రముఖ నటి ఆషికా రంగనాథ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. నటీమణులకు మద్దతుగా పరిశ్రమలోని అసలు వాస్తవాలను వివరిస్తూ ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు ప్రాధాన్యత లేకుండా పోవడానికి నటీమణులను నిందించడం ముమ్మాటికీ తప్పని, దీని వెనుక సినిమా ఇండస్ట్రీ నడిచే ఒక పెద్ద వ్యాపార వ్యవస్థ ఉందని ఆషికా పేర్కొన్నారు. చాలా మంది హీరోయిన్లకు ఇలాంటి భారీ పాన్-ఇండియా సినిమాల్లో నటించడం అనేది కేవలం నటనకు సంబంధించిన ఎంపిక మాత్రమే కాదని, తమ కెరీర్‌ను మార్కెట్‌లో నిలబెట్టుకోవడానికి చేసే ఒక వ్యూహాత్మక నిర్ణయమని స్పష్టం చేశారు. సాధారణంగా పెద్ద కమర్షియల్ చిత్రాలలో హీరోయిన్ పాత్రలు కేవలం యాక్షన్ సీక్వెన్స్‌ల మధ్యలో వచ్చే గ్లామరస్ విరామాలు లాంటివని, హీరోయిన్ స్వంత ఇమేజ్ కంటే హీరో ఎలివేషన్‌ను పెంచేలాగే ఆ పాత్రలను చాలా జాగ్రత్తగా డిజైన్ చేస్తారని అభిప్రాయపడ్డారు. అందుకే నటీమణులపై అనవసర నిందలు వేయడం ఆపి, ఇప్పటికీ ఇలాంటి గ్లామర్ పాత్రలనే ప్రేక్షకులు ఇష్టపడతారని నమ్ముతున్న మేకర్స్‌ను, ఈ పాతకాలపు వ్యవస్థను ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. నటీనటులు ఎప్పుడైనా తమకు వచ్చే అవకాశాల పరిధిలోనే బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారని, పెద్ద ప్రాజెక్ట్‌లలో భాగమవడం ద్వారా దేశవ్యాప్తంగా ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. ఒక సినిమాలో హీరోయిన్ పాత్ర సరిగ్గా రాయబడకపోతే ఆ తప్పు రచయితలు, దర్శకులదే కానీ.. ఆ పాత్రల్లో నటించిన మహిళలది కాదని ఆషికా రంగనాథ్ చెప్పుకోచ్చారు.

# 'మేన్ వాపస్ ఆవుంగా' ప్రమోషన్స్ -ఏఆర్ రెహమాన్

వాఘా బోర్డర్‌లో జవాన్ల కోసం ఏఆర్ రెహమాన్ ప్రత్యేక ప్రదర్శన ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ జూన్ 7వ తేదీన అట్టారీ సరిహద్దులో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వీరులకు సంగీత రూపంలో ఘన నివాళి అర్పించనున్నారు. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెడుతున్న బీఎస్ఎఫ్ జవాన్ల ధైర్యసాహసాలు, త్యాగాలు మరియు నిబద్ధతకు కృతజ్ఞతగా 'మేన్ వాపస్ ఆవుంగా' చిత్ర బృందంతో కలిసి ఆయన ఈ ప్రత్యేక ప్రదర్శనను ఇవ్వనున్నారు. 'జై హో ఎ ట్రిబ్యూట్ టు ది బ్రేవ్‌హార్ట్స్' పేరుతో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ గ్రహీత ఏఆర్ రెహమాన్‌తో పాటు దర్శకుడు ఇంతియాజ్ అలీ, యువ నటుడు వేదాంగ్ రైనా మరియు చిత్ర గాయకులు మోహిత్ చౌహాన్, పూజా తివారీ, నర్గిస్ కూడా పాల్గొననున్నారు. అట్టారీ బోర్డర్‌లోని జేసీపీ స్టేడియంలో ప్రతిరోజూ జరిగే ఐకానిక్ పరేడ్ వేడుకల సమయంలో, సాయంత్రం 4:30 గంటల నుండి 5:30 గంటల మధ్య ఈ అద్భుతమైన ప్రదర్శన జరగనుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ జూన్ 7వ తేదీన అట్టారీ సరిహద్దులో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వీరులకు సంగీత రూపంలో ఘన నివాళి అర్పించనున్నారు. దేశభక్తి, సంగీతం మరియు భావోద్వేగాల కలయికగా సాగనున్న ఈ వేడుక సరిహద్దులో ఒక మరపురాని అనుభూతిని మిగల్చనుంది. ఇక ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన 'మేన్ వాపస్ ఆవుంగా' చిత్రం 1947 నాటి భారత దేశ విభజన నేపథ్యంలో సాగే ఒక పీరియడ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతోంది. ప్రేమ, ఎడబాటు, వలసలు మరియు జ్ఞాపకాల చుట్టూ ఈ చిత్ర కథాంశం తిరుగుతుంది. చారిత్రక పరిణామాల వల్ల ఒక ప్రేమజంట జీవితంలో ఎదురైన ఒడిదుడుకులను సంగీత రూపంలో ఘన నివాళి అర్పించనున్నారు. దేశభక్తి, సంగీతం మరియు భావోద్వేగాల కలయికగా సాగనున్న ఈ వేడుక సరిహద్దులో ఒక మరపురాని అనుభూతిని మిగల్చనుంది. ఇక ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన 'మేన్ వాపస్ ఆవుంగా' చిత్రం 1947 నాటి భారత దేశ విభజన నేపథ్యంలో సాగే ఒక పీరియడ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతోంది. ప్రేమ, ఎడబాటు, వలసలు మరియు జ్ఞాపకాల చుట్టూ ఈ చిత్ర కథాంశం తిరుగుతుంది. చారిత్రక పరిణామాల వల్ల ఒక ప్రేమజంట జీవితంలో ఎదురైన ఒడిదుడుకులను ఈ సినిమాలో ఎంతో భావోద్వేగభరితంగా చూపించనున్నారు.



ఈ చిత్రం ద్వారా దర్శకుడు ఇంతియాజ్ అలీ, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, ప్రముఖ గీత రచయిత ఇర్షాద్ కామిల్‌ల క్రేజీ కాంబినేషన్ మరోసారి పునరావృతం కాబోతోంది. ఈ సినిమాలో షర్వారీ, నసీరుద్దీన్ షా, వేదాంగ్ రైనా మరియు దిల్జిత్ దోసాంజ్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, విండో సంగీత రూపంలో ఘన నివాళి అర్పించనున్నారు. దేశభక్తి, సంగీతం మరియు భావోద్వేగాల కలయికగా సాగనున్న ఈ వేడుక సరిహద్దులో ఒక మరపురాని అనుభూతిని మిగల్చనుంది. ఇక ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన 'మేన్ వాపస్ ఆవుంగా' చిత్రం 1947 నాటి భారత దేశ విభజన నేపథ్యంలో సాగే ఒక పీరియడ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతోంది. ప్రేమ, ఎడబాటు, వలసలు మరియు జ్ఞాపకాల చుట్టూ ఈ చిత్ర కథాంశం తిరుగుతుంది. చారిత్రక పరిణామాల వల్ల ఒక ప్రేమజంట జీవితంలో ఎదురైన ఒడిదుడుకులను ఈ సినిమాలో ఎంతో భావోద్వేగభరితంగా చూపించనున్నారు. ఈ చిత్రం ద్వారా దర్శకుడు ఇంతియాజ్ అలీ, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, ప్రముఖ గీత రచయిత ఇర్షాద్ కామిల్‌ల క్రేజీ కాంబినేషన్ మరోసారి పునరావృతం కాబోతోంది. ఈ సినిమాలో షర్వారీ, నసీరుద్దీన్ షా, వేదాంగ్ రైనా మరియు దిల్జిత్ దోసాంజ్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, విండో ఈ సినిమాలో ఎంతో భావోద్వేగభరితంగా చూపించనున్నారు. ఈ చిత్రం ద్వారా దర్శకుడు ఇంతియాజ్ అలీ, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, ప్రముఖ గీత రచయిత ఇర్షాద్ కామిల్‌ల క్రేజీ కాంబినేషన్ మరోసారి పునరావృతం కాబోతోంది. ఈ సినిమాలో షర్వారీ, నసీరుద్దీన్ షా, వేదాంగ్ రైనా మరియు దిల్జిత్ దోసాంజ్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, విండో సీట్ ఫిల్మ్స్ మరియు మోహిత్ చౌదరి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 12, 2026న థియేటర్లలో విడుదల కానుంది. భారత్ మరియు పాకిస్తాన్ భద్రతా దళాలు 1959 నుండి ప్రతిరోజూ అట్టారీ-వాఘా సరిహద్దులో సాంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ పరేడ్ వేడుకల్లో భాగంగా ఈ సంగీత కార్యక్రమం జరగనుండడం విశేషం.

# అఖిల్ జైనాబ్ తొలి వివాహ వార్షికోత్సవం

అక్కినేని కుటుంబంలో నేడు ప్రత్యేకమైన రోజు. యువ హీరో అఖిల్, ఆయన సతీమణి జైనబ్ తమ తొలి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. గతేడాది జూన్ 6న వైభవంగా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ జంట, నేడు తమ పెళ్లి జీవితంలో తొలి ఏడాదిని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అభిమానులు, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని అన్నపూర్ణ స్టూడియస్ తమ సోషల్ మీడియాలో అఖిల్-జైనాబ్‌ల పెళ్లి వేడుకకు సంబంధించిన అందమైన ఫోటోలను పంచుకుంది. "హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ" అంటూ షేర్ చేసిన ఈ చిత్రాలు క్షణాల్లోనే వైరల్‌గా మారాయి. పెళ్లి వేడుకలోని మధుర క్షణాలు మరోసారి అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. వైరల్ అవుతున్న వెడ్డింగ్ ఫోటోలు। అక్కినేని కుటుంబంలో నేడు ప్రత్యేకమైన రోజు. యువ హీరో అఖిల్, ఆయన సతీమణి జైనబ్ తమ తొలి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. గతేడాది జూన్ 6న వైభవంగా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ జంట, నేడు తమ పెళ్లి జీవితంలో తొలి ఏడాదిని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అభిమానులు, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గత ఏడాది జూబ్లీహిల్స్‌లోని అక్కినేని కుటుంబ నివాసంలో అత్యంత వైభవంగా అఖిల్-జైనాబ్‌ల వివాహం జరిగింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సినీ ప్రముఖులు, రాజకీయ రంగానికి చెందిన ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ వేడుక అప్పట్లో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా నిలిచింది. సంప్రదాయం, ఆధునికత కలగలిపిన ఆ వేడుకకు సంబంధించిన ఫోటోలు అప్పట్లో ఎంత వైరల్ అయ్యాయో, ఇప్పుడు కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంటున్నాయి. వైవాహిక జీవితాన్ని ఆనందంగా కొనసాగిస్తున్న అఖిల్, మరోవైపు తన సినీ కెరీర్‌పై పూర్తి దృష్టి పెట్టారు. ప్రస్తుతం ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం లెనిన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. దర్శకుడు మురళీ కిషోర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అఖిల్ సరసన భాగ్యలక్ష్మీ భోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్‌ఫుల్ కథాంశంతో రూపొందుతున్న ఈ మూవీపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకోవడంతో సినిమాపై మరింత హైప్ ఏర్పడింది. వెడ్డింగ్ యానివర్సరీ వేడుకల అనంతరం అఖిల్ పూర్తిస్థాయిలో 'లెనిన్' సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. పెళ్లి తర్వాత విడుదల కాబోతున్న తొలి సినిమా కావడంతో ఈ చిత్రాన్ని అఖిల్ కెరీర్‌లో కీలకంగా భావిస్తున్నారు. జూన్ 26న విడుదల కానున్న 'లెనిన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# 'పెద్ది' వివాదం

**-అనసూయ సంచలన వ్యాఖ్యలు!**



రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన 'పెద్ది' సినిమా ఇటీవల వివాదంగా మారిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ పాత్రను కేవలం గ్లామర్ కోసమే వాడరంటూ పెద్ది చిత్రయూనిట్‌పై విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ వివాదంపై ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ పరోక్షంగా స్పందించింది. సినిమా అనేది సమాజానికి ప్రతిబింబం మాత్రమేనని సమాజాన్ని మార్చాల్సిన పూర్తి బాధ్యత సినిమాలపైనే పెట్టకూడదని అనసూయ అన్నారు. సినిమాలో ఏది మంచి, ఏది చెడు అని తెలుసుకునే తెలివి ప్రేక్షకులకు ఉండాలని.. సినిమాలను చూసి పిల్లలను పెంచడం కరెక్ట్ కాదని ఆమె చెప్పారు. అదే సమయంలో, కథలు రాసే రచయితలు, దర్శకులు కూడా తమ బాధ్యతను మర్చిపోకూడదని.. ఎందుకంటే సమాజంలో ప్రజల ఆలోచనలను, ప్రవర్తనను మార్చే శక్తి సినిమాకు ఖచ్చితంగా ఉందని గుర్తుచేశారు.ఒకప్పుడు సినిమాల్లో హీరో అంటే మంచివాడని, విలన్ అంటే చెడ్డవాడని అందరికీ స్పష్టంగా తెలిసేదని.. కానీ ఈ రోజుల్లో పాత్రలు చాలా గందరగోళంగా మారిపోయాయని ఆమె ఆందోళన పడ్డారు.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449